క్లుప్తంగా

అయ్యప్ప మండల దీక్ష



మదనాపురం: మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో అయప్ప నామస్మరణతో మార్మోగింది. వేదపండితులు గోపాల కష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో 57మంది భక్తులు అయ్యప్పస్వామి మాల మండల దీక్షను చేపట్టారు. అంతకు ముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గురుస్వామి ఆశీస్సులు అందుకున్నారు.

ఇంటి వద్దే ఓటింగ్



ఖిల్లాఘనపురం: పోలింగ్ కేంద్రాలకు వెళ్లలేని దివ్యాంగులు, 80 ఏళ్లు దాటిన వృద్ధులకు ఇళ్ల వద్దే ఓటు వేసే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించిందని పోలింగ్ అధికారి శ్రీధర్‌బాబు అన్నారు. మండలంలోని మామిడిమాడ, సల్కెలాపురం, ఖిల్లాఘనపురం గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలకు రాలేని 28 మందితో బుధవారం ఓటు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మండలంలో ఇలాంటి వారు మొత్తం 59 మంది ఉన్నారన్నారు. ఇప్పటివరకు 46 మందితో ఓటు వేయించినట్లు తెలిపారు. గురువారం మిగిలిన 13 మందితో ఓటు వేయిస్తామని పీఓ పేర్కొన్నారు. ఆయన వెంట ఆర్‌ఐ గణేష్, పలువురు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

ఝల్కారీబాయికి నివాళి




వనపర్తి టౌన్: బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించేందుకు ఝాన్సీ లక్ష్మీబాయి రాజ్యంలో మహిళా సైన్యాధ్యక్షురాలిగా సేవలందించిన పోరాట యోధురాలు ఝల్కారీ బాయి అని ప్రజా వాగ్గేయకారుడు రాజారామ్ ప్రకాశ్ అన్నారు. ఝల్కారీ బాయి జయంతిని పురస్కరించుకొని టీజీపీసీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కవి గిరిరాజాచారి, నాగరాజు, దేవన్న నాయుడు, బాలేమియా, తగువుల వెంకటస్వామి పాల్గొన్నారు.

తుల్జాభవాని అమ్మవారి ఉత్సవాలు



ఖిల్లాఘనపురం: మండలంలోని సల్కెలాపురం తండాలో బుధవారం తుల్జాభవాని అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. తండాకు చెందిన గిరిజనులు తమ ఇష్టదైవమైన పోషమ్మ (తుల్జాభవాని) ఉత్సవాలను నిర్వహించారు. మంగళవారం ఉదయం నుంచి అమ్మవారి పూజలకు సంబంధించిన కార్యక్రమాలను చేపట్టిన గిరిజనులు రాత్రి ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఒక్కరి ఇంటి ముందు ధాన్యం బస్తాలు, బంతి పూలతో పాటుగా పలురకాల పూవులు తదితర వాటితో మండపాన్ని ఏర్పాటు చేసిన గిరిజనులు అమ్మవారిని మండపాల్లో ప్రతిష్ఠించారు. అమ్మవారికి పొటేళ్లను బలిచ్చి మొక్కులు తీర్చుకున్నారు. పండుగ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గిరిజన పాటలకు నృత్యాలు చేశారు.

మద్యం దుకాణాల్లో తనిఖీలు



కొత్తకోట రూరల్: ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో అధికారులు తనిఖీలు ముమ్మరం చేస్తున్నారు. బుధవారం రాత్రి కొత్తకోట పట్టణ కేంద్రంలోని మద్యం షాపులను దేవరకద్ర వ్యయ పరిశీలకులు తేజస్ (ఐఆర్ఎస్), మహబూబ్‌నగర్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ సైదులు, అసిస్టెంట్ వ్యయ పరిశీలకులు జగన్ పరిశీలించారు. ఈ సందర్భంగా వైన్ షాపులో గల మద్యం నిల్వతో పాటు లావాదేవీల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. మండల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారి శ్రీనివాసులు, ఎక్సైజ్ అధికారులు ఉన్నారు.

గద్వాల క్రైం: మద్యం తీసుకెళ్తున్న ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్‌ఐ శ్రీకాంత్ తెలిపారు. బుధవారం సాయంత్రం గద్వాల మండలం మెల్లచెరువు గ్రామానికి చెందిన ఆరుగురు అయిజ రోడ్డు మార్గంలోని ఓ వైన్ షాపు నుంచి రూ. 60 వేల విలువ గల మద్యం తీసుకెళ్తున్నారు ఈ సమాచారం మేరకు పట్టణ శివారులో తనిఖీ చేయగా మద్యం స్వాధీనం చేసుకుని ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

‘ప్రతి ఎకరాకు నీరందిస్తా’



మంగంపల్లిలో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

కొత్తకోట రూరల్: వనపర్తి నియోజకవర్గంలో గతంలో ఎమ్మెల్యేగా గెలిచిన ఏ నాయకుడు చేయని అభివృద్ధిని ఐదేళ్లలో పూర్తి చేశానని మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. ఆయన బుధవారం పెద్దమందడి మండలంలోని మంగంపల్లి, మంగంపల్లితండాలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగంపల్లిని పంచాయతీగా ఏర్పాటు చేశానని, సోళీపురం నుంచి రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేశానని తెలిపారు. పెద్దమందడి మండలంలో సాగు నీటి కాల్వలు ఏర్పాటు చేసి ప్రతి ఎకరాకు నీరందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, మన్నెపురెడ్డి, రాజప్రకాశ్‌రెడ్డి, వేణు పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంతో పాటుగా మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. బుధవారం ఆగారం, కమాలోద్దీన్‌పూర్, సోళీపురం, ఖిల్లాఘనపురం తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ప్రచారం చేశారు. ఆయా గ్రామాల్లో పాల్గొన్న ఎంపీపీ కృష్ణానాయక్, లక్ష్మారెడ్డి, రాళ్ల కృష్ణయ్య తదితరులు నాయకులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ మంత్రి నిరంజన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని వివరించారు.

గోపాల్‌పేట: ఎన్నికలు సమీపిస్తుండటంతో మండలంలోని బీఆర్ఎస్ నాయకులు మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి మద్దతు ప్రచారంలో జోరు పెంచారు. బుధవారం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు పదేళ్లగా చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు.



మంగంపల్లిలో చిన్నారులతో మంత్రి



ఆగారంలో..



గోపాల్‌పేటలో..

బీసీ అభ్యర్థినే సీఎం చేసుకుందాం



తిప్రాస్‌పల్లిలో మాట్లాడుతున్న మాదిరెడ్డి జలంధర్‌రెడ్డి

మక్తల్: రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ అభ్యర్థిని సీఎంగా చేసుకుందామని బీజేపీ మక్తల్ అభ్యర్థి మాదిరెడ్డి జలంధర్‌రెడ్డి అన్నారు. ఊట్కూర్ మండలంలోని తిప్రాస్‌పల్లి, బాపురం తదితర గ్రామాల్లో బీజేపీ అభ్యర్థి మాదిరెడ్డి జలంధర్‌రెడ్డి ప్రచారం ముమ్మరంగా చేస్తున్నారు. గ్రామాల్లో కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం చేసి కమలం గుర్తుకు ఓటువేయాలని కోరారు. అదేవిధంగా కాట్రేవ్‌పల్లిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు దాదాపు 50మంది జలంధర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మక్తల్ నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. ప్రధాని నరేంద్రమోదీ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయన్నారు. మక్తల్ పట్టణంలో ఆయన సతీమణి పద్మజారెడ్డి ప్రచారం చేస్తున్నారు. హైదరాబాద్‌లో వలస ఓటర్లకు ఆరేపల్లి, గుంటిపల్లి, లంకాల గ్రామాలకు చెందిన వలస ఓటర్లు ఉండటంతో అక్కడ ప్రచారం చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, పేట బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి రతంగ్‌పాండురెడ్డి, రాష్ట్ర నాయకుడు నాగురావునామాజీ, మున్సిపల్ చైర్మన్ పావని, మాగనూర్ ఎంపీపీ శ్యామలమ్మ, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, వైస్ చైర్మన్ అఖిలారెడ్డి, కౌన్సిలర్లు చీరాల సత్యనారాయణ, ప్రసన్నరెడ్డి, అర్చన, కర్ని లక్ష్మి, కౌసల్య, మండల అధ్యక్షుడు లక్ష్మన్, మండల అర్బన్ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ బాల్‌రాంరెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ద్యావరింటి నర్సింహారెడ్డి, నాగప్ప, ఈసరి నాగప్ప, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో పాల్గొన్న పద్మజారెడ్డి

ప్రజలకు అందుబాటులో ఉంటా



ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేస్తున్న బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎల్లేని సుధాకర్‌రావు



కొల్లాపూర్‌లో ప్రచారం చేస్తున్న ఎల్లేని భారతి

కొల్లాపూర్/కోడేరు/పెద్దకొత్తపల్లి/పాన్‌గల్: సమస్యల పరిష్కారానికి నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని కొల్లాపూర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎల్లేని సుధాకర్‌రావు అన్నారు. బుధవారం ఆయన నియోజకవర్గ అభివృద్ధిపై ఎన్నికల మేనిఫెస్టోను ఆయన విడుదల చేశారు. అనంతరం ఎల్లేని మాట్లాడుతూ మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, బీఆర్ఎస్ అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డి హామీలు నమ్మి మోసపోవద్దని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే కొల్లాపూర్‌కు రైల్వేలైన్, పారిశ్రామిక జోన్, జోగులాంబ గద్వాల జిల్లా నుంచి కొల్లాపూర్ మీదుగా దేవరకొండ వరకు నేషనల్ హైవే, పర్యాటక అభివృద్ధి, గ్రామాలు, తండాలకు రహదారుల నిర్మాణం, శ్రీశైలం నిర్వాసితులకు పూర్తిస్థాయిలో ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తానన్నారు. పాన్‌గల్‌లో మాందాపూర్ గ్రామానికి చెందిన పలువురు ఎల్లేని సమక్షంలో బీజేపీలో చేరారు. ఎన్నికల ఇన్‌చార్జ్ నరేష్, బీజేపీ నాయకులు చిన్నమల్లయ్య, శ్రీనివాస్‌యాదవ్, రామన్‌గౌడ్, భరత్‌చంద్ర, పరశురామ్, సింగోటం రామన్న, పుల్లయ్య, రఘు, తదితరులున్నారు.

ఎల్లేని సతీమణి ప్రచారం

కొల్లాపూర్ పట్టణంతో పాటు కోడేరు మండలంలోని కొండ్రావుపల్లి, పెద్దకొత్తపల్లి మండలం పెద్దకార్పాములలో బీజేపీ అభ్యర్థి ఎల్లేని సుధాకర్‌రావు సతీమణి భారతి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీజేపీ మేనిఫెస్టో పత్రాలను ఆమె ఓటర్లకు పంచారు.

ఓటు వజ్రాయుధం వంటిది



ఓటుహక్కు వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

వనపర్తిటౌన్: ఓటు హక్కు వినియోగం అంటే చేతికి సిరా చుక్క అంటించుకోవడం కాదని.. భవిష్యత్ తరాల బాగుకు, అభివృద్ధికి పాటుపడే నాయకుడిని ఎన్నుకునే వజ్రాయుధమని నోడల్ అధికారి రాం మహేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లాకేంద్రంలోని ఎస్వీఎంఆర్ డిగ్రీ కళాశాలలో ‘నేను తప్పనిసరిగా ఓటు వేస్తా’ అనే కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. భారత రాజ్యాంగం 18 ఏళ్లు నిండిన యువతకు ఓటు హక్కు కల్పించిందని.. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటును తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా ఓటింగ్ ప్రక్రియ, ఓటు వేసే విధానం, భారత ఎన్నికల సంఘం రూపొందించిన యాప్‌లు, రిటర్నింగ్ అధికారి, సిబ్బంది విధుల గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగరాజు, డీసీపీఓ రాంబాబు, డీహెచ్‌ఈడబ్ల్యూ కో–ఆర్డినేటర్ భాస్కర్, డీసీపీయూ నరేందర్, నరేష్, సిబ్బంది వాణి, సుమ, సలోమి తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు అరికట్టాలి..

జిల్లాకేంద్రంలోని ఎస్వీఎంఆర్ డిగ్రీ కళాశాలలో బుధవారం మహిళ, శిశు సంక్షేమశాఖ, బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలల హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీసీపీయూ సోషల్ వర్కర్ ఎం.నరేందర్ హాజరై మాట్లాడారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, చేసిన, ప్రోత్సహించినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అందిస్తున్న సేవలను వివరించారు. బాలలకు ఏవైన సమస్యలుంటే చైల్డ్ హెల్ప్‌లైన్ టోల్‌ఫ్రీ నంబర్ 1098కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

విగ్రహ ప్రతిష్ఠ పూజలు

అయిజ: మండల కేంద్రంలోని కాళమ్మపేటలో నూతనంగా నిర్మించిన కాళికాదేవి ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ పూజలు బుధవారం ప్రారంభమయ్యాయి. గంగపూజ, గో పూజ, గురు ప్రార్థన, యాగశాల ప్రవేశం, గణపతి పూజ, పుణ్యాహవచనం, ధ్వజారోహణం, దేవనాంది అంకురార్పణ, పంచగవ్య ప్రాశన, ప్రోక్షణ, రక్షాబంధనం, అఖండ దీపారాధన, గణపతి హోమం, దీక్షాహోమం, మహా మంగళ హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వినియోగం కార్యక్రమాలు వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.



అవినీతి పాలకులను ఇంటికి సాగనంపుదాం



మూలమళ్లలో భగత్‌సింగ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వాకిటి శ్రీహరి

ఆత్మకూర్: కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందుతాయని కాంగ్రెస్ పార్టీ మక్తల్ నియోజకవర్గ అభ్యర్థి వాకిటిశ్రీహరి అన్నారు. బుధవారం ఆయన మండలంలోని ఖానాపూర్, మూలమల్ల, జూరాల, గుంటిపల్లి, మోట్లంపల్లిలో ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సీతాదయాకర్‌రెడ్డి, నాగరాజుగౌడ్, ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, సిద్ధార్థరెడ్డి, సంజీవ్‌ముదిరాజ్, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

భారీగా చేరికలు

వాకిటి శ్రీహరి సమక్షంలో బీఆర్ఎస్‌కు చెందిన మాజీ ఎంపీటీసీ వెంకటనర్సింగ్‌రావు, సింగిల్‌విండో మాజీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, ఇతర నాయకులు కాంగ్రెస్‌లో చేరారు.

జోష్ నింపిన హన్మంత్‌రావు

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు హన్మంత్‌రావు మూలమళ్లలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని కార్యకర్తల్లో జోష్ నింపారు. కాంగ్రెస్ దేశానికి ఏమి చేయలేదని విమర్శిస్తున్న బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని, ప్రాజెక్టులు వాళ్ల తాతలు కట్టారా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో నాయకులు గంగాధర్‌గౌడ్, అయూబ్‌ఖాన్, తులసీరాజ్, పరమేష్, నల్గొండ శ్రీను, రహ్మతుల్లా, వినయ్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి ఉన్నారు.

మక్తల్: మండలంలోని జక్లేర్, కాట్రేవ్‌పల్లి, రామసముద్రం, ఏర్నాగన్‌పల్లి తదితర గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరికి మద్దతుగా జెడ్పీ చైర్‌పర్సన్ వనజమ్మ ప్రచారం చేశారు. అనంతరం పలువురికి కాంగ్రెస్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. మక్తల్ పట్టణంలో వాకిటి శ్రీహరికి మద్దతుగా ఆయన సతీమణి వాకిటి లలిత ఇంటింటి ప్రచారం చేశారు. మండలంలోని సోమేశ్వర్‌బండలో జిల్లా మత్స్యశాఖ చైర్మన్ కోళ్ల వెంకటేష్, కావలి హరి ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు భారీగా కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలోమాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, బీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రకాంత్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, గణేష్‌కుమార్, రవికుమార్, చంద్రశేఖర్‌గౌడ్, తాయప్ప పాల్గొన్నారు.

మాగనూర్: మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరికి మద్దతుగా మండలంలో కాంగ్రెస్ నాయకుల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో పేదలకు సంక్షేమ పథకాలు అందాయని, రాష్ట్రంలో బీఆర్ఎస్, కేంద్రంలో బీజేపీలు పదేళ్లు అధికారంలో ఉండి చేసిందేమి లేదన్నారు.

అమరచింత: సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందించి దేశ వ్యాప్తంగా పేదరికం నిర్మూలనకు కృషి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు జుబేర్‌అహ్మద్ అన్నారు. మక్తల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న వాకిటి శ్రీహరిని గెలిపించాలని కోరుతూ పట్టణంలోని ఆరు, ఏడు వార్డులో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీధర్, మన్నాన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న హన్మంత్‌రావు

ముమ్మరంగా ప్రచారం

- కాంగ్రెస్ వనపర్తి అభ్యర్థి మేఘారెడ్డిని గెలిపించాలని కోరుతూ జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రవీందర్‌రెడ్డి ఖిల్లాఘనపురం మండలంలోని సోళీపురంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అందరూ హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు.
- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేయనున్న ఆరు గ్యారంటీలతో పేదలకు మేలు జరుగుతుందని కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం పాన్‌గల్, బుసిరెడ్డిపల్లి, రాయినిపల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు.
- వనపర్తి నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అనుజ్ఞారెడ్డికి మద్దతుగా బుధవారం జిల్లా కేంద్రంలో బీజేపీ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జాతీయ యువమోర్చ అధ్యక్షుడు, ఎంపీ తేజస్విసూర్య మాట్లాడుతూ అనుజ్ఞారెడ్డి గెలుపునకు కృషి చేయాలని కోరారు.

వ్యక్తి మృతి

కోడేరు: బైక్ అదుపు తప్పి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం జోగులాంబ జిల్లా ఇటిక్యాల మండలం, కొండేరు గ్రామానికి చెందిన మద్దిలేటి(40) గ్రామం నుంచి పెద్దకొత్తపల్లికి సొంత పనుల కోసం ద్విచక్ర వాహనంపై వచ్చి పనులు ముగించుకొని తిరిగి కోడేరు మీదుగా వెళ్తుండగా ఎత్తం గట్టు వద్ద బైక్ అదుపు తప్పి అక్కడిక్కడే మృతి చెందాడు.

సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యం



వెంకటగిరిలో మాట్లాడుతున్న ఆలవెంకటేశ్వర్‌రెడ్డి

దేవరకద్ర రూరల్/భూత్పూర్/చిన్నచింతకుంట: ప్రజలు, అభివృద్ధి, సంక్షేమాన్ని కోరుకుంటున్నారని, అది బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం కొకుంట్ల మండలంలోని వెంకటగిరి, వెంకంపల్లి, రేకులంపల్లి, పేరూర్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో దేశానికే ఆదర్శంగా తెలంగాణ నిలిచిందన్నారు. పేరూర్ లిఫ్ట్ పనులు పూర్తయితే కౌకుంట్ల, దేవరకద్ర, చిన్నచింతకుంటలకు సాగునీరు సమృద్ధిగా అందుతుందన్నారు. వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. కాటం ప్రదీప్ కుమార్ గౌడ్, సర్పంచ్‌లు పాల్గొన్నారు. కర్వెనలో ఎమ్మెల్యే ఆల సతీమణి మంజుల ప్రచారం నిర్వహించారు. వింటో చైర్మన్ కదిరె అశోక్‌రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి చిన్నచింతకుంట మండలంలోని అప్పంపల్లి, ముచ్చింతల, దాసర్‌పల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.

మద్యం పట్టివేత

అయిజ: మండలంలోని సంకాపురం చౌరస్తాలో మంగళవారం రాత్రి ఎక్సైజ్ అధికారులు రూట్‌వాచ్ నిర్వహిస్తూ మద్యాన్ని పట్టుకున్నారు. అక్రమంగా మద్యం తరలిస్తున్న గట్టు మండలానికి చెందిన కుర్వ నరసింహులుపై కేసు నమోదు చేసి గద్వాల ఎక్సైజ్ కార్యాలయానికి తరలించారు. అతని వద్ద 17.28 లీటర్ల మద్యాన్ని, బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ గోపాల్ తెలిపారు.

ప్రతిపక్షాలకు గుణపాఠం తప్పదు



గోవర్ధనగిరిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

వీపనగండ్ల: బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధిపై అనవసర రాద్ధాంతం చేస్తున్న ప్రతిపక్షాలకు వచ్చే ఎన్నికల్లో గుణపాఠం తప్పదని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. గతంలో ఎనో ఏళ్లుగా అధికారాన్ని వెలగబెట్టిన నాయకులు స్వార్థ ప్రయోజనాల కోసం పనిచేశారని మండిపడ్డారు. బుధవారం గోవర్ధనగిరి, గోపల్‌దిన్నె తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కమలేశ్వర్‌రావు, మల్లయ్యయాదవ్, ధారాసింగ్, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, సత్యనారాయణగౌడ్, సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: కొల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే మరోమారు ఎమ్మెల్యేగా బీరం హర్షవర్ధన్‌రెడ్డిని గెలిపించాలని నాగర్‌కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు అన్నారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ వలస జిల్లా పాలమూరులో ప్రతి ఎకరాకు సాగునీరందించిన ఘనత బీఆర్ఎస్ పార్టీకి దక్కిందన్నారు. కార్యక్రమంలో నాగరాజు, సింగిల్ విండో చైర్మన్ రాజేందర్‌గౌడ్, వెంకటయ్య, ప్రేమ్ రాజారావు, మశన్న, బాలస్వామి, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి

బీరం హర్షవర్ధన్‌రెడ్డి గెలుపు కోసం పెద్దకొత్తపల్లి, ఆదిరాల, ముష్టిపల్లి గ్రామాల్లో ఆయన సతీమణి విజయమ్మ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా యాపట్ల, పెద్దకార్పాముల, ముష్టిపల్లి, మరికల్ గ్రామాల్లో ముస్లిం నాయకులు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిని ఆదరించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గణేష్‌రావు, వెంకటయ్య, నాగరాజు, నర్సింహ, యూసుఫ్, సలీం, ఖాజ పాల్గొన్నారు.

కోడేరు: మండలంలోని కొండ్రావుపల్లిలో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సోదరి ఉమాదేవి ఈ ఎన్నికల్లో రెండోసారి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిని గెలిపించాలని కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ రుక్మారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

కొల్లాపూర్: బీఆర్ఎస్ పార్టీతోనే కొల్లాపూర్ అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి తల్లి బిచ్చమ్మ అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఎమ్మెల్యే బీరం చేపట్టిన అభివృద్ధిని వివరిస్తూ ఇంటింటి ప్రచారం చేశారు.

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో జెడ్పీటీసీ చిట్టెమ్మ, రాజేష్ ఎమ్మెల్యేగా మరోమారు హర్షవర్ధన్‌రెడ్డికి అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సురేందర్‌గౌడ్, రాజేష్, శేషు, మతీన్, ముబీన్, రఫియొద్దీన్, ఎస్‌కే ఖాజా, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



కొల్లాపూర్‌లో ప్రచారంలో చేస్తున్న బీరం బిచ్చమ్మ